# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 12-01-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

**1.** **హరిత ఇంధన రంగం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు పది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు.**

**2.** **హైదరాబాదులో అన్ని హంగులతో ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవన నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు.**

**3.** **ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ కో సోలార్ పార్క్ వల్ల పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ తెలిపారు.**

**4.** **తెలంగాణాలో ఈ నెల 26వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని రెవిన్యూశాఖ మంత్రి పి. శ్రీనివాస రెడ్డి చెప్పారు.**

**5.** **దేశ యువతకు స్ఫూర్తిగా నిలిచిన ఆధ్యాత్మిక గురువు స్వామీ వివేకానంద జయంతిని ఈరోజు జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.**

**6.** **దేశంలో మాదక ద్రవ్యాలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాలు సహకరించాలని హోం శాఖ మంత్రి అమిత్ షా కోరారు.**

==========================

హరిత ఇంధన రంగంలో ఆంధ్ర ప్రదేశ్ కు పది లక్షల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు రానున్నాయని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతిలో పాత్రికేయులతో నిన్న ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.... అనకాపల్లి జిల్లా పూడిమడక ప్రాంతంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని, ఈ హైడ్రోజన్‌తో ఎరువులు ..., రసాయనాలు తయారవుతాయని...., హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాలలో మంచి గిరాకీ ఉందని చెప్పారు.

--------------------------

ఆంధ్ర ప్రదేశ్ లోని కర్నూలు జిల్లా పిన్నాపురం వద్ద ఏర్పాటైన అతి పెద్ద గ్రీన్ కో సోలార్ పార్క్ వల్ల భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ తెలిపారు.

ఈ ప్రాంతాన్ని విహంగ వీక్షణం ద్వారా పరిశీలించిన అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ... ఈ ప్రాజెక్టు జిల్లాకు ..., రాష్ట్రానికి మాత్రమే కాకుండా దేశానికే పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తుందని చెప్పారు.

దీని ద్వారా ప్రత్యక్షంగా పది వేల మందికి, పరోక్షంగా నలభై వేల మందికి ఉపాధి లభిస్తుందని పవన్ కళ్యాణ్ వివరిస్తూ .....

..వాయిస్..26 సెకన్లు

---------------------------

హైదరాబాదులో ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవన నిర్మాణానికి ఈ నెలాఖరులోగా శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు..

ఈ అంశంపై సంబంధిత అధికారులతో హైదరాబాదులో సమీక్ష జరిపారు. అన్ని రకాల ఆధునిక వసతులు అందుబాటులో ఉండేలా ఆస్పత్రి నిర్మాణం జరగాలని ..., భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారులు ..., వాహనాలు నిలిపి ఉంచే స్థలం ..., రోగుల సహాయకులు సేద తీరే ప్రదేశం ఏర్పాటు చేయాలని అధికారులకు రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.

---------------------------

తెలంగాణా రాష్ట్రంలో ఈ నెల 26వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని రెవిన్యూ ..., గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

హైదరాబాదులో నిన్న ఆయన మాట్లాడుతూ... అర్హులందరికీ రేషన్ కార్డులు అందుతాయని స్పష్టం చేశారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని, నియోజకవర్గానికి 3 వేల 5 వందల చొప్పున ఇళ్ళు కేటాయిస్తామని, ఈ నెల నుండే లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని వివరించారు. భూ భారతి చట్టాన్ని, ఎటువంటి పొరబాట్లు జరగకుండా అమలు చేస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు.

---------------------------

సంక్రాంతి పండుగ సందర్భంగా సికింద్రాబాదు పేరెడ్ మైదానంలో రేపటి నుండి పతంగుల పండుగ జరగనుందని తెలంగాణా రాష్ట్ర పర్యాటక ..., సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను మంత్రి నిన్న ఆవిష్కరించారు. 15వ తేదీ వరకు జరిగే ఈ పతంగుల పండుగలో వివిధ రాష్ట్రాలు.., ఇండోనేసియా..., శ్రీలంక ..., స్కాట్ లాండ్..., మలేసియా తదితర దేశాల ప్రజలు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ మూడు రోజుల పాటు రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా అనేక కార్యక్రమాలు జరుగుతాయని జూపల్లి కృష్ణారావు వివరించారు.

---------------------------

ప్రముఖ ఆధ్యాత్మిక గురువు ...., భారతీయ యువతకు ఆదర్శనీయులైన స్వామీ వివేకానంద జయంతి ఈ రోజు. ఆధునిక యుగపు గొప్ప ఆధ్యాత్మికవేత్తలలో ఒకరుగా ప్రసిద్ధి గాంచిన ఆయన 1863 జనవరి 12వ తేదీన కోల్‌కత్తాలోని ఒక బెంగాలీ కుటుంబంలో జన్మించారు. ఆయన అసలు పేరు నరేంద్ర దత్తా. భగవంతుని ఉనికి కోసం వేదనాపూరిత మనసుతో సతమత మవుతున్న సమయంలో నరేంద్రునికి ఆధ్యాత్మిక గురువు శ్రీ రామకృష్ణ పరమహంస పరిచయ భాగ్యం కలిగింది. ఆయన బోధనల నుండి స్వామీ వివేకానంద స్ఫూర్తి పొందారు. వివేకానందుడు చూపిన మార్గం దేశ యువతను సన్మార్గంలో నడిపించింది. వివేకానందుని బోధనలు ...., సందేశాలు భారతీయ యువతకు మాత్రమే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు అనుసరణీయమయ్యాయి.

వివేకానందుని జయంతిని కేంద్ర ప్రభుత్వం 1984వ సంవత్సరం నుండి జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహిస్తోంది.

1893వ సంవత్సరం సెప్టెంబర్ 11 వ తేదీన అమెరికా దేశంలోని చికాగో నగరంలో జరిగిన సర్వ మత సమ్మేళనంలో స్వామి వివేకానంద చేసిన ప్రసంగం యావత్ ప్రపంచ ప్రజలలో స్ఫూర్తి కలిగించింది.

....వాయిస్......29 సెకన్లు

1902 జులై 4 వ తేదీన వివేకానంద శివైక్యం చెందారు.

---------------------------

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్‌లో వివిధ శాఖలకు అపరిష్కృతంగా ఉన్న బిల్లులు ..., బకాయిల మొత్తం 6 వేల 7 వందల కోట్ల రూపాయలను విడుదల చేయడానికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు.

వెలగపూడి సచివాలయంలో ఆర్థిక శాఖపై నిన్న జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాత్రికేయులతో మాట్లాడుతూ .... ఉద్యోగుల జి.పి.ఎఫ్., పోలీసు శాఖ ..., విద్యార్థుల ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ ..., అమరావతి కౌలు రైతులకు ఈ మొత్తాన్ని చెల్లించనున్నట్లు చెప్పారు.

---------------------------

తిరుపతి తొక్కిసలాట ఘటనలో గాయపడిన వారికి తిరుమల తిరుపతి దేవస్థానం ... టిటిడి నిన్న పరిహారం అందజేసింది. టి.టి.డి. చైర్మన్ బి.ఆర్. నాయుడు తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి గత రాత్రి ఈ పరిహారం అందజేశారు. ఈ సందర్భంగా బి.ఆర్. నాయుడు మాట్లాడుతూ ....

.. వాయిస్..37 ఎకన్లు

---------------------------

దేశంలో మాదక ద్రవ్యాలు అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాలు సహకరించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కోరారు. మాదక ద్రవ్యాల నివారణ ...., జాతీయ భద్రతపై డిల్లీలో నిన్న జరిగిన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ .... కఠిన చర్యలు చేపట్టడం ద్వారా మాదక ద్రవ్యాలకు సంబంధించిన మొత్తం వ్యవస్థను నిర్మూలించాలని సూచించారు. మాదక ద్రవ్యాలు దేశంలోకి రావడానికి గాని లేదా దేశం నుండి వెళ్ళడానికి గాని ఎటువంటి పరిస్థితులలో అనుమతించరాదని స్పష్టం చేశారు. గత పదేళ్ళలో 56 వేల కోట్ల రూపాయల విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేయడం మంచి పరిణామమని ..., గత ఏడాది 17 వేల కోట్ల రూపాయల విలువైన మాదక ద్రవ్యాలను ధ్వంసం చేశారని అమిత్ షా వివరించారు.

---------------------------

సంక్రాంతి పండుగ సందర్భంగా స్వస్థలాలకు వెళ్ళే ప్రయాణీకులతో ఆంధ్రప్రదేశ్..., తెలంగాణా రాష్ట్రాలలోని రైల్వే స్టేషన్లు.., బస్సు స్టేషన్లు కిట కిట లాడుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాదు – విజయవాడ జాతీయ రహదారిలో వాహనాల రద్దీ నెలకొంది. నిన్నటి నుండే విద్యా సంస్థలకు కూడా సెలవులు ప్రకటించడంతో రద్దీ

మరింత ఎక్కువైంది. టోల్ ప్లాజాల వద్ద బారులు తీరిన వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రయాణీకుల సౌకర్యార్థం ఉభయ రాష్ట్రాల రోడ్డు రవాణా సంస్థలు ప్రత్యేక బస్సులు ..., రైల్వే శాఖ ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నాయి. విమాన సర్వీసులకు కూడా బాగా రద్దీ పెరిగింది

---------------------------

ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను కేంద్ర జల శక్తి పార్లమెంటరీ సారథ్య సంఘం నిన్న పరిశీలించింది. ఎగువ ..., దిగువ కాఫర్ డ్యాం ..., హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజక్టు తదితర నిర్మాణ పనులను ఈ సంఘం పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంది. ఆయా ప్రాంతాలలో కాంట్రాక్టు ఏజెన్సీ ..., ప్రాజెక్టు ఇంజినీర్లు ... పనుల పురోగతిపై ఏర్పాటు చేసిన చాయా చిత్ర ప్రదర్శనను కూడా సంఘం సభ్యులు తిలకించారు.

======================